క్లుప్తంగా

శివం టు శివంపై మసి పూసే యత్నం

శ్రీకాళహస్తి: రోడ్డు ఎక్కడ మధుసూదన? అంటూ పచ్చ మీడియాలో శివం టూ శివం రోడ్డు పై విషం చిమ్మే ప్రయత్నం చేశారు. 30 ఏళ్ల బొజ్జల గోపాల కష్టారెడ్డి పాలనలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణను ఆలోచించిన పాపాన పోలేదు. పట్టణంలోని ముఖ్యమైన సమస్యల్లో ట్రాఫిక్ సమస్య చాలా పెద్దది. దీన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి గుర్తించారు. పరిష్కారంగా శివం టు శివ రోడ్డుతోనే సాధ్యమని భావించారు. వెంటనే చెట్టు పుట్టలతో కొండలు గుట్టలుగా ఉన్న ఆ ప్రాంతాన్ని జేసీబీలు పెట్టి చదును చేసి సర్వేకు అనుకూలంగా సిద్ధం చేశారు. దేవస్థానం తరుపున సర్వే నిర్వహించి పిట్టల వారి వీధిలో రోడ్డుకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించి, వారికి వేరే చోట స్థలాలు కేటాయించారు. అనంతరం సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టి 5 వంతెనలను కలుపుతూ రోడ్డు వేయడం ద్వారా శివం టు శివం రోడ్డు పూర్తి అవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రోడ్డు జయరామారావు పార్కు దగ్గర నుంచి ప్రారంభమై అర్ధనారీశ్వర గుడి వరకు నిర్మించేలా ప్రతిపాదనలు పంపించారు. అంతేకాక దేవదాయ కమిషనర్‌తో మాట్లాడి సుమారు రూ.29 కోట్ల నిధులు సాధించగలిగారు. పచ్చ మీడియా ఆంధ్రజ్యోతిలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని పచ్చి అసత్య రాతలు రాశారు. ఫిబ్రవరి నెలలో దానికి సంబంధించి శంకుస్థాపన కూడా జరిగింది. ఆలయం తరుపున టెండర్ ప్రక్రియ జరగాల్సి ఉంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ ప్రక్రియ ఆలస్యం అయ్యింది.

ప్రజలు జగనన్న పాలననే కోరుకుంటున్నారు


పాగాలి ఎన్నికల ప్రచారంలో నాయకులు

ఏర్పేడు: ప్రజలు మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలననే కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు అన్నారు. గురువారం మండలంలోని పాగాలి, కుమ్మరి గుంట, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ప్రజల కోసం సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా తమ జగనన్న పాలనే కావలంటున్నారని తెలిపారు. కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్ రాజ్యలక్ష్మి, గోపాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో మాజీధ్యక్షుడు నాగార్జున రెడ్డి, నాయకులు చిరంజీవి, రాజులపాలెం రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద గురువారం ఎస్‌ఐ వెంకటనరసింహం సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో వాహనాల్లో మద్యం, డబ్బులు రవాణా కాకుండా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు మద్యం, డబ్బును అక్రమంగా తరలిస్తే స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మధుసూదన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం


శ్రీకాళహస్తి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు

శ్రీకాళహస్తి: ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేసిన బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 23వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. అందుకే తమకు మాత్రమే ప్రజలను ఓటు అడిగేహక్కు ఉందన్నారు. అలాగే మధుసూదన్‌రెడ్డి కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రూ.కోట్ల నిధులతో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గత ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్‌రెడ్డికి ప్రజలు 38 వేలు మెజారిటీ ఇచ్చారని, ఈసారి మరింత మెజారిటీతో గెలిపించాలని కోరారు. మధుసూదన్‌రెడ్డి చొరవతోనే గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఐదేళ్లుగా అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ముక్కంటి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో ఆయన విజయం ఖాయమని నామినేషన్ ర్యాలీకి తరలివచ్చిన అశేష జనమే ఉదహరణ అని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మురళీయాదవ్, రాజా ముదిరాజ్, కంఠా ఉదయ్‌కుమార్, మొగరాల గణేష్, హరినాథ్‌నాయుడు, ఉత్త రాజశేఖరవణకుమార్, షఫీ, జబ్బార్, బాషా, షేక్ జిలానీ బాషా, సురేష్, గరికపాటి చంద్ర, ఆశా కిరణ్, వెంకటసుబ్బన్న, రమేష్, బలరాం, గిరి ప్రసాద్‌గౌడ్, మోహన్, జయశంకర్, షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న అంజూరు శ్రీనివాసులు

సంక్షేమానికి మరోసారి పట్టం కట్టాలి


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కిందని, ఇలాంటి పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని ఆ పార్టీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిందేపల్లి, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆమె ఐదేళ్ల పాలనలో అమలు చేసిన పథకాల లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హయాంలో కరువుకాటకాలతో ప్రజలు తల్లడిల్లారని చెప్పారు. వర్షాలు ముఖం చాటేశాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రకృతి కూడా సహకరించిందని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కానరాని టీడీపీ, జనసేన నాయకులు సూపర్ సిక్స్ పథకాలంటూ సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజల వద్దకు వస్తున్నారని, వారి బూటకపు మాటలు నమ్మొద్దని తెలిపారు. సంక్షేమ పథకాలు యథాతథంగా కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి డాక్టర్ గురుమూర్తిని ఎంపీగా, బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్యయాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్ పెంచలయ్య, గంగాధరం, మోహనప్రియ, మునిరామయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, సుమన్‌రెడ్డి, చెంచురెడ్డి, మునికుమార్, శరత్‌బాబు, వెంకటయ్య, చంద్రమౌళి, కేశవులురెడ్డి, గాలి గుణశేఖర్ నాయుడు, చెంగల్‌రాయులు, సురేఖ, గురునాథం, కరీముల్లా, జీపీ యాదవ్, కమలాకర్‌రెడ్డి, రాంబత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నపై నమ్మకాన్ని మరింత పెంచాలి


మాట్లాడుతున్న రాజేష్

నారాయణవనం: అందరి సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ జనరంజక పాలన అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సైనికుల్లా పనిచేద్దామని సత్యవేడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ క న్వీనర్లు, గృహసారథులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేష్ మాట్లాడుతూ గృహసారథులు, సచివాలయ బూత్ కమిటీ కన్వీనర్లు పటిష్టంగా ఉంటేనే ఓటింగ్ శాతం పెరుగుతుందని, అప్పుడే అత్యధిక మెజారిటీ వస్తుందని తెలిపారు. పోలింగ్‌కు సిద్ధం చేయడంలో భాగంగా ప్రతి గడపను తొక్కి జగనన్నపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేందుకు ప్రజలతో మమేకం కావాలన్నారు.

ప్రతి ఇంటిని సందర్శించాలి

పార్టీ నియోజకవర్గ అదనపు పరిశీలకుడు డాక్టర్ చింతల ద్వారకానాథ్‌రెడ్డి మాట్లాడుతూ నూకతోటి రాజేష్ నామినేషన్‌కు తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు, అశేష జనవాహినే పార్టీ గెలుపునకు శుభసూచికగా నిలుస్తోందని అన్నారు. తటస్థ ఓటర్లను, అసంతృప్తిగా ఉన్న ప్రతిపక్ష కార్యకర్తలను కలవాలని, జగనన్న చేసిన మేలును వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తమ పరిధిలో పార్టీ శ్రేణులను సమన్వయ పరుస్తూ పనిచేయాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ సారకాయలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శివశంకర్, కోఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, పార్టీ నాయకులు అన్నాదొరై, పళణిరెడ్డి, రాజారెడ్డి, కిరణ్, మనోహర్, వెంకటేష్, మోహన్, సారకాయలు, హేమచంద్రారెడ్డి, శరవణ, తిరువేంగడం, రాజా, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సత్యవేడులో 28 నామినేషన్లు


వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజేష్ తరపున నామినేషన్ అందజేస్తున్న బీరేంద్రవర్మ

సత్యవేడు: చివరిరోజు 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 8రోజులు సాగిన ఈ ఘట్టంలో 24మంది అభ్యర్థులు 38 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ నరసింహులు తెలిపారు. గురువారం యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్ సీపీ) అభ్యర్థి నూకతోటి రాజేష్ తరపున పార్టీ తాడిపత్రి పరిశీలకుడు బీరేంద్రవర్మ ఒక సెట్ నామినేషన్‌నుదాఖలు చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయకుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా సత్యవేడు మండలం ఓబులరాజు కండ్రిగ, పీవీపురం పంచాయతీకి చెందిన ఎస్.చెంగయ్య, కేవీబీపురం మండలం ఆరే గ్రామానికి చెందిన వెట్టి వెంకటేష్, జడ్డా నాగదుర్గా మేఘన, కొమ్మల రాఘవయ్య, కొల్లా విజయకుమార్, సి.కిరణ్‌కుమార్, వి.దామస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బాలగురవం బాబు, బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థులుగా సి.సుప్రియ, కె.ధనంజయన్, తెలుగు దేశం పార్టీ తరుపున, స్వతంత్ర అభ్యర్థిగా కేవీబీపురానికి చెందిన యాతటి రమేష్ బాబు నామినేషన్‌నుదాఖలు చేశారు.

రమణీయం.. కల్యాణం



నారాయణవనం: స్థానిక వీరరాఘవస్వామి దేవస్థానంలో నవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీసీతారాముల కల్యాణాన్ని కనులవిందుగా నిర్వహించారు. సాయంత్రం శ్రీసీతారాముల చిత్రపటాన్ని ఊయలపై వేదికపై అధిష్ఠింపచేశారు. వేద మంత్రాల మధ్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ తీర్థ ప్రసాదాలతో పాటు పానకం, వడపప్పు పంపిణీ చేసింది.

జేఈఈలో ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

శ్రీకాళహస్తి: జేఈఈ మెయిన్స్–2024 సెషన్ 1, సెషన్–2లో పట్టణంలోని ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థి ఏ.వినయ్ ప్రతిభ చూపాడు. 95.2శాతం మార్కులు సాధించి అడ్వాన్స్‌డ్‌కు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థిని కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ అభినందించారు. ప్రిన్సిపాల్ సుబ్బరత్నం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనసేన బరితెగింపు

శ్రీకాళహస్తి: జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట వినుత జన్మదినం సందర్భంగా పట్టణంలో కోడ్ నిబంధనలకు విరుద్ధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అనేక కూడళ్లలో సేవా కార్యక్రమాలు, అన్నదానాలు చేసినట్లు సోషల్ మీడియాలో ఆపార్టీ నేతలు డబ్బాలు కొట్టుకోవడం వైరల్ అయ్యింది. అయినా అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలకు తావిస్తోంది.

బూత్ ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నూకతోటి రాజేష్

- సీఎం జగనన్నతోనే ప్రజలందరికీ మేలు
- మరోసారి ఆయన్నే ముఖ్యమంత్రి చేసుకోవాలి

బుచ్చినాయుడుకండ్రిగ : ప్రజల కష్టాలు తెలుసుకుని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికులా పనిచేయాలని సత్యవేడు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ పిలుపునిచారు. గురువారం బుచ్చినాయుడుకండ్రిగలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మండలంలోని బూత్ లెవెల్ ఏజెంట్లకు జగనన్న కోసం మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ సంక్షేమ పాలన అందుకున్న ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని బూత్ వరకు తీసుకెళ్లి ఓటును వేయించేలా వైఎస్సార్‌సీపీ బూత్ లెవెల్ ఇన్‌చార్జ్‌లు కృషి చేయాలని కోరారు. సత్యవేడు నియోజక వర్గంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సుమారు 2 వేల కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. టీడీపీ పాలనలో పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలు పరిష్కరించి, ప్రజలకు జగనన్న ప్రభుత్వం మేలు చేసిందన్నారు. అవినీతి, బంధుప్రీతికి అస్కారం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నూటికి 90 శాతం మందికి ఏదో ఒక పథకం కింద పథకాల లబ్ధి అందిందని తెలిపారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే పథకాలు కొనసాగుతాయని తెలియజేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా తిరుపతి జిల్లా కో కన్వీనరు వేలూరురాకేష్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి ఇంటిని బూత్ కమిటీ ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలు జరిగే లోపు కనీసం ఐదుసార్లు సందర్శించాలని తెలిపారు. పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా నేత అరణిసుధాకర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, మణినాయుడు, గురవయ్య, మునికృష్ణారెడ్డి, జేసీసీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, హరిప్రసాద్, ఇమామ్‌బాషా, మునిరాజా, వెంకటమ్మ, వెంకటాద్రి, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి


బండారుపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: సంక్షేమ పథకాలే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రిని చేస్తాయని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. గురువారం మండలంలోని బండారుపల్లె , ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమైనా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి, సంక్షేమం జరిగినట్లు వివరించారు. సీఎం జగనన్న అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. సంక్షేమ సారథికి అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, వడ్లతాంగళ్ బాలాజీరెడ్డి, రత్నం రెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లు ప్రజలను వంచించారు


బుక్‌లెట్ అందిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 ఏళ్ల పాలించిన బొజ్జల కుటుంబం ప్రజలను పూర్తిగా విస్మరించారని, అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి ఆరోపించారు. పట్టణంలోని 2, 3 వార్డుల పరిధిల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలు 30ఏళ్లు బొజ్జల కుటుంబాన్ని నమ్మి అవకాశం ఇచ్చారని, దాన్ని వారు సద్వినియోగం చేసుకోకుండా హైదరాబాద్‌కే పరిమితమై, శ్రీకాళహస్తి అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి గెలిచిన అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించారని తెలిపారు. 30 ఏళ్ల అభివృద్ధిని నాలుగున్నర ఏళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. కరోనా వేళ బొజ్జల కుటుంబం హైదరాబాద్‌కే పరిమితం కాగా, మధుసూదన్‌రెడ్డి ప్రాణాలకు తెగించి రూ.కోట్ల నిధులు వెచ్చించి అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. పట్టణంలో హిందువులకు తాళిబొట్లు, పట్టువస్త్రాలు, ముస్లిం వధువులకు మేనమామ సాంగ్యంగా బీరువా, మంచం వంటి అందిస్తున్నారని పేర్కొన్నారు. బొజ్జల కుటుంబం ఎవరికీ సాయం చేసిన దాఖలాలు లేవని, ఎన్నికలు అయిన తరువాత గెలిచినా, ఓడిన ప్రజలకు అందుబాటులో ఉండకుండా పోతారని ఆరోపించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకులు యుగంధర్, చల్లా జయరామయ్య, లోకేష్‌యాదవ్, పాలమంగళం రవి, వాసుదేవనాయుడు, పాండు, ప్రకాశం పంతులు, బుజ్జిరెడ్డి, సుందరరామిరెడ్డి, పల్లం గోపి, కందాటి ఈశ్వర్ రెడ్డి, గరికపాటి చంద్ర, శివయ్యయాదవ్, జయరామయ్యయాదవ్, రమేష్, యుగంధర్‌రెడ్డి, జయరామయ్య, సుధాక్, జగదీశ్వరయ్య, వెంకటేశ్వర్లు, పులి రామచంద్ర, చల్లా సుధాకర్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన


స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెలుతున్న పరిశీలకుడు

సత్యవేడు: నియోజకవర్గ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలోని నామినేషన్ సెంటర్‌ను, పాలిటిక్నిక్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను గురువారం ఎన్నికల పరిశీలకుడు ఉజ్వల్ కుమార్ గోష్ (ఐఏఎస్) పరిశీలించారు. తొలుత నామినేషన్ సెంటర్‌ను పరిశీలించిన ఆయన విధుల్లో ఉన్న అధికారులను వివరాలు, నామినేషన్లపై ఆరా తీశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. రోజు వారి హాజరువుతున్న అధికారుల రిజిస్టర్లు పరిశీలించారు. ఆర్‌ఓ నరసింహులు, ఏఈఆర్‌ఓ రామాంజనేయులు, ఎంపీడీఓ చంద్రశేఖర్, మండల స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

వాస్తవాలు వక్రీకరించి పచ్చ బాకా


టీడీపీ హయాంలో సేకరించిన భూములు

ప్రభుత్వంపై బురదజల్లేందుకు 'ఆంధ్రజ్యోతి'లో 'జగన్ పాగాలి కబుర్లు' శీర్షికన ప్రచురితమైన విషపు రాతల కథనంపై విమర్శలు వెల్లువెత్తాయి. తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులు పరిహారం అందక నష్టపోగా.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురదచల్లేందుకు అసత్యాలను వండి వార్చింది. టీడీపీ హయాంలో ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వ ప్రయోజనాల కోసం సేకరించిన భూముల రైతులకు నష్ట పరిహారం చెల్లించలేదు. భూములు కోల్పోయిన రైతులు అప్పటి టీడీపీ నాయకులు, అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకున్న దిక్కు లేదు. ఈ విషయాలు తెలుసుకోకుండా టీడీపీ ప్రయోజనం కల్పించేలా అసత్యాలను కథనంగా ప్రచురించింది.నిజం ఏమిటంటే..

–ఏర్పేడు

- పాగాలి భూములపై విషం చిమ్మిన పచ్చ పత్రిక
- టీడీపీ హయాంలో నిర్వాసితులకు అందని నష్టపరిహారం
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వివరాల సేకరణ

మండలంలోని పాగాలి రెవెన్యూలోని సర్వే నంబర్లు 50, 51లో పాగాలి, పంగూరు ఎస్సీ కాలనీలకు చెందిన సుమారు 25 మంది రైతులకు చెందిన 44 ఎకరాల డీకేటీ, సీజేఎఫ్‌సీ భూములు ఉన్నాయి. 2017లో అప్పటి టీడీపీ హయాంలో ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వ ప్రయోజనాల కోసం రైతుల భూములను సేకరించారు. రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు నష్ట పరిహారం చెల్లిస్తామని టీడీపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. వీరిలో సుమారు 15 మంది రైతులకు రూ.5 లక్షల వంతున వారి బ్యాంకు ఖాతాలకు జమచేసింది. మిగిలిన రైతులకు పరిహారం చెల్లించలేదు. 2019లో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టింది. ఇటీవల ఈ భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిర్వాసితులు తమ ఘోడును తహసీల్దారు, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందిచిన ఎమ్మెల్యే నిర్వాసితుల విరాలను సేకరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారులు వివరాలను సేకరించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. నష్టపరిహారం చెల్లించి ఇండస్ట్రియల్ పార్క్ పనులను చేపడతామని, అప్పటి వరకు భూములను సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఇంతలోనే సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు చేపట్టలేదు.

చంద్రబాబు మోసం చేశారు.



చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో మా పొలాలను దౌర్జన్యంగా లాక్కొనారు. మా కుటుంబానికి 3.50 ఎకరాల డీకేటీ భూములు ఉన్నాయి. భూముల్లో మినుము పంటను వేసేవాళ్లం. ప్రభుత్వ ప్రయోజనాల కోసమని అప్పట్లో ఒక్కొక్క ఎకరాకు రూ.10 లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదు.

–చెంగారెడ్డి, నిర్వాసితుడు, పాగాలి

వైఎస్సార్‌సీపీలోనే న్యాయం



మా భూముల్లో మినుము పంటను జీవనాధారంగా చేసుకుని జీవించేవాళ్లం. ప్రభుత్వ ప్రయోజనాల కోసమని 2017లో మా భూములను బలవంతంగా టీడీపీ ప్రభుత్వం లాక్కొంది. మాకు నష్టపరిహారం చెల్లించలేదు. వైఎస్సార్ సీపీ ప్రభు త్వం వచ్చాక న్యాయం చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

–బుజ్జి, పాగాలి

భూముల సాగుకు ఎమ్మెల్యే హామీ



భూములకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ఇండస్ట్రియల్ పార్క్ పనులు ప్రారంభిస్తామని, అప్పటి భూములను సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. ప్రస్తుతం మా భూముల్లో మినుము పంట సాగు చేసుకుంటున్నాం. టీడీపీ హయాంలో నష్టపరిహారం చెల్లించలేదు.

–సుబ్రమణ్యం, రైతు, పాగాలి

పాహిమాం..రక్షమాం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధ శ్రీముత్యాలమ్మ ఆలయ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర చివరి రోజు వేడుకలతో ముత్యాలమ్మగుడివీధిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం ముత్యాలమ్మ గంగపెట్టెను ఊరేగించారు. రాత్రి 8 గంటల సమయంలో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. పాలకమండలి చైర్మన్‌అంజూరు శ్రీనివాసులు, ఈవో ఎస్వీ నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఆలయఅధికారులు పాల్గొన్నారు.